తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 204
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం 05-03-2024



KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009


## డబ్బులు తీసుకొని ప్రశ్నలు అడిగితే వారిని రక్షించలేం

- స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం



జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 4:

అసెంబ్లీల్లోని ఎమ్మెల్యేలు, పార్లమెంట్లోని ఎంపీలకు.. అవినీతి, లంచం కేసుల్లో విచారణ నుంచి మినహాయింపు ఉండదని సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పును వెలువరించింది. ఈ మేరకు.. 1998లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. దేశవ్యాప్తంగా చట్టసభ సభ్యులకు సంబంధించిన లంచాలు, అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసుల విషయంపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసుల నుంచి మినహాయింపు ఎవరూ పొందలేరని తెలిపింది. లంచం కేసులో చట్టసభ సభ్యులకు మినహాయింపు

..మిగతాది 2 లో



# పెద్దన్నలా వ్యవహరించండి

అభివృద్ధి కోసం వేదికలు పంచుకుంటాం... సంక్షేమంలో సమన్వయంతో పని చేస్తాం...
సమాఖ్య స్ఫూర్తిని గౌరవించడమే మా సిద్ధాంతం... రాష్ట్రం విషయంలో రాజీపడబోం..
ఆత్మగౌరవం విషయంలో తలెత్తుకునే ఉంటాం... మోడీని కోరిన రేవంత్

## మణిపూర్ లో మళ్లీ అలజడి



జయభేరి, ఇంఫాల్, మార్చి 4:

గత ఏడాది జూన్ లో మణిపూర్ లో కుకీ, మెయితీ తెగల మధ్య జరిగిన గొడవ ఎంత దారుణానికి దారితీసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బలవంతంగా మతం మార్చుకుని.. గిరిజన ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. తమను కేవలం మైదానాలకే పరిమితం చేశారని కుకీలపై మెయితీలు ఆరోపించడం మొదలుపెట్టారు.. మణిపూర్ లోని కొండ ప్రాంతాలను మొత్తం కుకీలు ఆక్రమించుకున్నారని విమర్శిస్తూ వారిపై దాడులకు పాల్పడ్డారు. అప్పట్లో ఇద్దరు మహిళలని నగ్నంగా ఊరేగించిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది..మెయితీలకు బిజెపి అండదండలు అందిస్తోందని, అక్కడ జరుగుతున్న గొడవలకు ఆ పార్టీనే కారణమని

..మిగతాది 2 లో

## తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సర్కార్ పూర్తిగా సహకరిస్తుంది



జయభేరి, ఆదిలాబాద్ మార్చ్ 4:

తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదిలాబాద్లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు."రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం" అని అన్నారు. అంబారీ ఆదిలాబాద్ పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కథ కంచికేనా..

- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని తమ ప్రభుత్వం భావిస్తోంది
- ప్రధాని ముందు రేవంత్ సంచలన ప్రకటన

జయభేరి, ఆదిలాబాద్ మార్చ్ 4:

తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. "గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. దానివల్ల మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ క్రమంలో దానిని ఏం చేయాలనేది అంతుపట్టడం లేదు. నిపుణుల సూచన ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హట్టి వద్ద

..మిగతాది 2 లో



## ఎల్ఆర్ఎస్పై బీఆర్ఎస్ పోరాటం

- 6న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు: కేటీఆర్



జయభేరి, హైదరాబాద్ మార్చ్ 4:

రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి హస్తం పార్టీ అడ్డమైన హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతలు మాట మార్చారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు

..మిగతాది 2 లో

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం




జయభేరి, హైదరాబాద్:

ముషీరాబాద్ లో గృహ జ్యోతి పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లింగ్ ను మహిళలకు అందించారు. మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ,500 కే గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామనిమంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, హైదరాబాద్ కలెక్టర్ అనుదిప్ దురషెట్టి తదితరులు పాల్గొన్నారు.




## హైకమాండ్ ఏం తేల్చబోతుంది?

- 64తెలంగాణ బీజేపీలో ఎన్నికల ఖర్చు పై రచ్చ..

జయభేరి, హైదరాబాద్ మార్చ్ 4:

తెలంగాణ కాషాయ పార్టీలో కొత్త రచ్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల ఖర్చు విషయంలో పోటీ చేసిన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫండ్ పక్కదారి పట్టిందని పలువురు నేతలు రచ్చకెక్కుతున్నారు.మరికొందరు అధిష్టానం వరకు ఈ వివాదాన్ని తీసుకువెళ్లారు. బీజేపీ హైకమాండ్ ఎన్నికల ఖర్చు లెక్కలపై ఏం తేల్చబోతుంది ? లెక్కలు సరిచేస్తారా ?

..మిగతాది 2 లో

## హాట్ టాపిక్ గా మాధవీలత



జయభేరి, హైదరాబాద్, మార్చి 4:

తెలంగాణ బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల తరువాత ఓ పేరు మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది. హైదరాబాద్ లోక్సభ స్థానంపై ఫోకస్ చేస్తోన్న బీజేపీ.. అక్కడి నుంచి ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీపై ఓ మహిళను బరిలో నిలుపుతున్నారు. డాక్టర్ మాధవి లత ను హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయించి, ఎంఐఎం

..మిగతాది 2 లో



## 15 నుంచి హాఫ్ డే స్కూల్స్

జయభేరి, హైదరాబాద్, మార్చి 4:

తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో.. విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు బడులు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాలలకు ఒంటిపూట బడులపై విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

..మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## పెద్దన్నలా వ్యవహరించండి

దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా అభివర్ణించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్ను జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి వర్చువల్గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయనిదానిద్వారా దేశంబలపడుతోందని వివరించారు.తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయనిదానిద్వారా దేశంబలపడుతోందని వివరించారు.కేంద్రంలో తాము తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పాతిక కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు మోదీ. పదేళ్లుగా అనేక రంగాల్లో వృద్ధి బాటలో దూసుకెళ్తున్నామని తెలియజేశారు. లంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు రేవంత్.గుజరాత్లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమీని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు రేవంత్. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతక ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు.

## కాళేశ్వరం కథ కంచికేనా..

బ్యారేజ్ నిర్మిస్తాం. దీని ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీనికోసం మీ సహకారం కావాలని" రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ప్రధానమంత్రి పర్యటించిన నేపథ్యంలో.. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ఆయన ముందు ఉంచారు. ఇప్పటికే ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిఒకసారి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించారు. అంతకుముందు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలించి, అధికారుల సమక్షంలో అక్కడి పరిస్థితిని వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాళేశ్వరం పరిస్థితి ఏంటి? లక్షల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఆ ఎత్తిపోతల పథకం వృథా నేనా? అలాంటప్పుడు ఆ పంట పొలాలకు నీరు ఎలా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన సమాధానాలు రాలేదు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయి.. అన్నారం బ్యారేజ్ వద్ద ఇసుక మేటలు వేస్తోంది. సుందిళ్ల బ్యారేజీ సురక్షితం కాదని ప్రభుత్వం చెబుతోంది.ఇప్పటికే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద నాలుగు నెలలు క్రాఫ్ హాలిడే ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీటి పారుదల శాఖ అధికారులు కూడా అవే సంకేతాలు ఇచ్చారు. మరోవైపు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నాశనం చేస్తున్నదని మండిపడుతోంది. ఇలాంటి క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ముందు ఒక సంచలన ప్రకటన చేశారు.దానికి ప్రధానమంత్రి ఎస్ అని చెప్పలేదు. అలాగని నో అని కూడా అనలేదు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్నప్పుడు తుమ్మిడి హట్టి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయింది. భారత రాష్ట్రసమితి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రతిపాదించిన తుమ్మిడి హట్టి దగ్గర కాకుండా భూపాలపల్లి జిల్లా పరిధిలో మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించింది. సరిగ్గా గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగి పోయాయి. ఆ తర్వాత అన్నారం బ్యారేజ్ లో ఇసుక మేటలు వేసింది. అయితే వీటిని పరిశీలించిన కేంద్ర అధికారులు, రాష్ట్ర అధికారులు రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం పనికిరాదని తేల్చేస్తున్నారు. అందువల్లే వీటికి మరమ్మతులు నిర్వహించే కంటే.. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించడం మంచిదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. మరి దీనికి కేంద్రం సహకరిస్తుందా? లేదా? అనేది తేలాల్సి ఉంది.

## హాట్ టాపిక్ గా మాధవీలత

కంచుకోటను బద్ధలుకొట్టాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. ఓ అగ్రనేతను కాకుండా మహిళా నేత మాధవి లతకు హైదరాబాద్ స్థానం నుంచి ఛాన్స్ ఇవ్వడంతో ఎవరీమే అని చర్చ జరుగుతోంది. కొంపెల్ల మాధవీ లత కోఠిలోని మహిళా కళాశాల లో రాజనీతి శాస్త్రంలో ఎంఏ చదివారు. డాక్టర్ కొంపెల్ల మాధవీ లత విరించి హాస్పిటల్స్ చైర్పర్సన్ గా సేవలు అందిస్తున్నారు. ఆమె ఒక ప్రొఫెషనల్ భరతనాట్యం డాన్సర్. తన పిల్లలకు హోమ్స్కూల్కు ఎంచుకున్నట్లు ఆమె చెబుతుండేవారు. ఆమె లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు. దాంతోపాటు మాధవీ లత లతామా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలుగా ప్రసిద్ధి. హైదరాబాద్లోని తన లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల్లో పలు ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహార పంపిణీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా హింధూ ధర్మం, హిందూ సాంప్రదాయాలపై ఆమె మాట్లాడే మాటలు, ఇచ్చే ప్రసంగాలో ఎందరినో ఆకట్టుకున్నాయి. హైందవ సంస్కృతి, సాంప్రదాయాలపై ఆమె చేసే వ్యాఖ్యలు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఎన్ఎసీసీ క్యాడెట్గా, క్లాసికల్ మ్యూజికల్ సింగర్గా సైతం మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంఐఎం కంచుకోట పాతబస్తీలో తరుచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టేవారు. ప్రధాని మోదీ నాయకత్వం, బీజేపీ విధానాలకు ఆకర్షితురాలై మాధవీ లత బీజేపీలో చేరారు. పాతబస్తీలో ఏమైనా సమస్యలు వస్తే, వాటికి పరిష్కారం చూపించేవారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చేవారు. బీజేపీ ప్రతినిధిగా అసదుద్దీన్ విధానాలను తనదైన శైలిలో వ్యతిరేకించడంతో పార్టీ అధిష్టానం దృష్టిలో పడ్డారు. గతంలో హైదరాబాద్ లోక్సభ స్థానం నుంచి బరిలోకి దిగిన బీజేపీ నేతలు రెండో స్థానంలో నిలిచారు కానీ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయారు. తెలంగాణలో ఎంఐఎం గెలిచే ఒక్క ఎంపీ స్థానం హైదరాబాద్. ప్రస్తుత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ 2004 నుంచి వరుస ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. 2009, 2014, 2019 నాలుగు వరుస లోక్ సభ ఎన్నికల్లో నెగ్గుతూ వస్తున్నారు. అసదుద్దీన్ కు ముందు ఆయన తండ్రి సలావుద్దీన్ ఒవైసీ 1984 నుంచి 2004 వరకు రెండు దశాబ్దాలపాటు పలు మార్లు ఎంపీగా గెలుపొందారు. అంటే హైదరాబాద్ సీటు 1984 నుంచి నాలుగు దశాబ్దాలుగా ఒవైసీల అడ్డా. ఈసారి ఎలాగైనా ఎంఐఎంకు చెక్ పెట్టి, విజయం సాధించాలని భావిస్తున్న బీజేపీ అధిష్టానం అనూహ్యంగా మాధవీ లతకు ఛాన్స్ ఇచ్చింది. ఎంతో ఆస్తి ఉన్నా సాధారణ జీవితమే తనకు ఇష్టమని చెప్పే మాధవీ లత ఆధ్యాత్మిక విషయాలు, సంస్కృతి, సాంప్రదాయాలపై తన అభిప్రాయాల్ని నిర్మోహమాటంగా చెబుతుంటారు. అసదుద్దీన్ పైనే పోటీకి నిలపడంతో మాధవీ లత మరోసారి హాట్ టాపిక్ అయ్యారు.

# ప్రతిపక్షాలకే అవినీతి మరకలా..?

**స్వతంత్ర రాజ్యాంగ సంస్థలుగా ఉండాల్సిన సిబిఐ, ఇడి, ఐటి సంస్థల దాడులు, కేసులు విచారణ, అరెస్టులు, పని విధానం ప్రస్తుతం సంచలనం కలిగిస్తున్నాయి.ప్రధానిగా మోడీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి దాడులు ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై నిత్యకృత్యమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాదుచివరకు, న్యాయ వ్యవస్థ, చట్టసభల స్వతంత్రను సైతం అనుమానించేలా కొన్నిసంఘటనలు జరుగుతున్నాయి.**



దేశంలో చురుకైన ప్రత్యర్థులు అందరిపై సిబిఐ, ఇడి, ఐటి దాడులు, కేసులు నిత్యకృత్యం అయ్యాయి.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రత్యర్థి రాజకీయ పక్షాల ప్రభావిత నేతల్ని ప్రచారానికి దూరం చేయాలన్న వ్యూహం కనిపిస్తుందని, బిజెపిపై 'ఇండియా' కూటమి ఆరోపణగా ఉంది? ఇటీవల జరిగిన సంఘటనలే తీసుకుంటే భూకుంభ కోణం పేరుతో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఇడి అరెస్టుకు ముందు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడంతో జార్ఖండ్ రాష్ట్రంలో అధికార సంక్షోభం ఏర్పడింది. జార్ఖండ్ ముక్తి మోర్చాను స్థాపించి గిరిజన ఉద్యమం ద్వారా శిబుసోరెన్ స్వతంత్రంగా జార్ఖండ్లో అధికారం లోనికి వచ్చారు.ఆయన కుమారుడే హేమంత్ సోరెన్. కాంగ్రెస్తో కలిసి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన హేమంత్ సోరెన్ బిజెపి ప్రత్యర్థిగా ప్రస్తుతం గిరిజన తిరుగుబాటు నేత పేరుతో ఉన్న బిర్సాముండా జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. ఇక ఇదే బాటలో ఎన్నికల ముందు డిల్లీ సిఎం కేజ్రీవాల్ను అరెస్టు చేసే కుట్ర జరుగుతోందని ఆప్ ఆరోపించింది. నిజంగా కేజ్రీవాల్ పరిస్థితిని బిజెపి విచారణ పేరుతో భయానకంగా మార్చింది. అవినీతికి వ్యతిరేక ఉద్యమంలో పుట్టిన కేజ్రీవాల్, ఆమ్ఆద్మీ పార్టీని పీకల్లోతు అవినీతి కేసుల్లోకి దింపి ఆ పార్టీ రాజకీయ మార్కును బిజెపి తుడిచివేసిందనే ఆవేదన ఆప్ కార్యకర్తల్లో ఉంది. ఆప్ జాతీయ పార్టీ హోదా పొందడం, పంజాబ్ విజయం తర్వాత ఆప్ పార్టీపైన ఈ రకమైన దాడులు తీవ్రం అయ్యాయనే అనుమానం ఆ పార్టీ నేతలలో ఉంది. ఇంకా చిత్రం ఏమంటే తమ ఎంఎల్ఎలను కొనుగోలు చేసి తమ ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించిన కేజ్రీవాల్, విద్యామంత్రి ఆతీశీలపై బిజెపి కేసుపెట్టి కేంద్రం ఆధీనంలోని పోలీసులను ముఖ్యమంత్రిని విచారించేందుకు పంపడం విశేషం.కేజ్రీవాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్న కేసు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం. ఇదీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఫార్సుల మేరకు సిబిఐ, ఇడి చేపట్టిన కేసులే! వంద కోట్ల కుంభకోణం అన్నారే కానీ ఇంత వరకు ఎలాంటి రికవరీలేదు. ఇప్పటికే ఢిల్లీ విద్యా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో ఏడాదిగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నారు. దేశానికే తలమానికంగా వైద్యం ప్రజలకు చేరువ చేసిన మోహాళ్ళ క్లినిక్ సృష్టికర్త సత్యేంద్ర జైన్ ఇడి అండర్ ట్రయల్ ఖైదీగా రెండేళ్ళుగా జైలులో మగ్గుతున్నారు.

ఇంకా మరీ విచిత్రం ఏమంటే ఆప్ ఎంపి సంజయ్ సింగ్కు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేకుండా చార్జిషీట్లో తన పేరు ఉచ్ఛరించారని బహిర్గతం చేసిన ఆయనకు సిబిఐ బహిరంగంగా పొరపాటు జరిగింది అని ఒప్పుకొంది. అయితే ఆయన అటు తర్వాత పార్లమెంటులో మోడీ, అమిత్ షా విధానాలు దుయ్యబట్టారు, సస్పెండ్ అయ్యారు.చివరకు లిక్కర్ కుంభకోణంలో ఉన్న ఓ అప్రూవర్ స్టేట్మెంట్ తీసుకుని ఎవరికైతే కేసులో పొరపాటున పేరు ఉచ్ఛరించారని ఒప్పుకున్నారో అదే కేసులో నిజంగానే చేర్చి ప్రస్తుతం విచారణ ఖైదీగా జైలు పాలయ్యారు. ఇక బీహార్లో బిజెపికి కొరకరాని కొయ్యగా వున్న లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం దర్యాప్తు సంస్థల వేటలో ఉండనే ఉన్నారు. ఉదాహరణకు కూటమి మారి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా బిజెపి అండతో అధికారం చేపట్టిన మరుసటి రోజే అంతకు ముందు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ కుమారుడు తేజస్వి యాదవ్కు సిబిఐ నోటీసులు ఇచ్చింది. ఇక దేశంలో బిజెపికి వ్యతిరేకంగా వున్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తమిళనాడులో ఓ మంత్రి, శివసేన నేత సంజయ్ రౌత్, మమతా బెనర్జీ, సమాజ్ వాది నేత అఖిలేశ్ యాదవ్, చత్తీస్గఢ్ మాజీ ముఖ్యమంత్రి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, చివరకు గుజరాత్ గిరిజన నేత వరకు ఈ సంస్థలు కేసులు మోపబడ్డవారే. ఇంతేకాదు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపి నుండి కాంగ్రెస్లో చేరిన మరుక్షణమే వివేక్ వెంకటస్వామిపై సైతం దాడులు జరిగాయి. వీటన్నింటి నేపథ్యంలోనే 'ఇండియా' కూటమి కన్వీనర్ మల్లిఖార్జున ఖర్గే మోడీ మళ్ళీ గెలిస్తే ఎన్నికలనేవి ఉండవు, రష్యా అధ్యక్షుడు పుతిన్లా నియంతగా సెటిల్ అవుతారని ప్రమాద హెచ్చరికగా చేశారు.

అయితే ఈ కేసులన్నీ చూసినప్పుడు అధికారం అనేది అవినీతికి దగ్గరగా ఉంటుందా! అన్న అనుమానం రాక మానదు. ఇకపోతే ఇవే రాజ్యాంగ సంస్థలు అధికార పక్షం బిజెపిపై ఒక్క కేసు నమోదు కావడం లేదు. అంటే ఆ పార్టీలో అంతానీతిమంతులేనా? అదే ప్రధాని చెప్పకనే చెప్పడానికి ప్రయత్నిస్తున్న వ్యూహంగా కనిపిస్తుంది. అయితే బిజెపి లో వున్న నేతలేం పూర్తిగా నీతిమంతులా అన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. గతంలో కాంగ్రెస్ నాయకుడుగా ఉండగా ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి హిమంతు బిశ్వాస్ శర్మపై సరస్వతి కుంభకోణం ఉంది. ఆయన బిజెపిలో చేరి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నీతివంతులయ్యారు? కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప పై అవినీతి మరకను బిజెపి చెరిపేసింది. బిజెపి పార్టీతో సఖ్యతగా వున్న ప్రాంతీయ పార్టీలు సైతం ఎన్ని కేసులు ఉన్నా భద్రంగానే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై చాలా కేసులు ఉన్నప్పటికీ కోర్టుకు సైతం హాజరు కావడం లేదు. కీలక సమయాల్లో బిజెపికి మద్దతు ఇచ్చి ఆయన భద్రంగానే ఉన్నారు.

బిఆర్ఎస్పై ఎన్ని ఆరోపణలు వచ్చినా కేంద్ర పెద్దలు మోడీ, అమిత్ షా లు పలు మార్లు కెసిఆర్పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కానీ ఇడి, సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది లేదు. కారణం ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ వ్యతిరేక పక్షంలో ఉండడమే? గతంలో మాదిరిగా మళ్లీ ఏదైనా అవసరం రావచ్చునే బిజెపి ముందు చూపు కావచ్చును. మొత్తం మీద రాజ్యాంగ సంస్థల దాడులు, కేసులు ఎన్నికల ముందు ఎవరు నీతిపరులు, ఎవరు అవినీతి పరులు? తేల్చే అవకాశం, విచారణ తంతు ఇప్పట్లో తేలే అవకాశం లేదు. కానీ ఎన్నికల ముందు ఈ వ్యవహారం కొందరికి మోదం, కొందరికి ఖేదంలా మారింది.

## హైకమాండ్ ఏం తేల్చబోతుంది?

వదిలేస్తారా ?తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ఖర్చు లెక్కలపై ఆరా తీస్తోంది. ఎన్నికల సందర్భంగా వచ్చిన పార్టీ ఫండ్ దారితప్పిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై పలువురు బీజేపీ అభ్యర్థులు హస్తినకు ఫిర్యాదులు చేశారు. పార్టీ హైకమాండ్ ఇచ్చిన నిధులు కింది వరకు అందకపోవడంతో.. చాలా సెగ్మెంట్లలో పార్టీ ఓడిపోయిందని వారు అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లారట. రాష్ట్రానికి చెందిన పలువురు నేతల ఫిర్యాదు మేరకు నిధుల సంగతి తేల్చేందుకు తెలంగాణలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు చెందిన షాడో టీమ్ రంగంలోకి దిగిందని చెబుతున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజించి ఫండ్ కేటాయించిందని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. నియోజకవర్గాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారని వారు వెల్లడించారు. ఏ కేటగిరీ అంటే గెలిచేదిగా, బీ అంటే కొంచెం కష్టపడితే గెలిచేదిగా, సీ కేటగిరి అంటే గెలిచే ఛాన్స్ లేకపోయినా.. పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యం. అయితే పార్టీకి ఏమాత్రం బలం లేని పలు అసెంబ్లీ సెగ్మెంట్లకు భారీగా నిధులు సమకూర్చారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.అదే గెలుపునకు దగ్గరలో ఉన్నారనుకున్న సెగ్మెంట్లకు చాలా తక్కువ నిధులు కేటాయించడంతో ఓటమి పాలయ్యామని పలువురు పార్టీ అధిష్టానం ముందు ఆవేదన వ్యక్తం చేశారట. అభ్యర్థుల నుంచి అందిని ఫిర్యాదుల మేరకు అసలు..ఎవరికెంత ఇచ్చారనే దానిపై అమిత్ షా టీమ్ రంగంలోకి దిగిందని చెబుతున్నారు.

## మణిపూర్ లో మళ్లీ అలజడి

అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మణిపూర్ వివాదం పై తీవ్ర విమర్శలు వ్యక్తమైన నేపథ్యంలో కేంద్రం అక్కడ బలగాలను మోహరించింది. గొడవలు జరగకుండా నిలుపుదల చేసింది. కొద్దిరోజుల పాటు ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతంలో మళ్లీ అలజడి మొదలైంది.జాతీయ మీడియాలో ప్రసారమవుతున్న కథనాల ప్రకారం తమను మైదాన ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేసిన కుకీలపై మెయితీలు తిరగబడుతున్నారని తెలుస్తోంది. "మతం మార్చుకొని.. అటవీ ప్రాంతంలో తన మతానికి సంబంధించిన నిర్మాణాలు చేపట్టి.. మా సంస్కృతి సంప్రదాయాలపై విష ప్రచారం చేస్తున్నారని" ఆరోపిస్తూ మెయితీలు ఆందోళన చేస్తున్నారు. అయితే మొన్నటిదాకా ఆందోళనలతో అట్టుడికి పోయిన మణిపూర్ ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందనుకుంటే.. మెయితీలు మళ్లీ తిరుగుబాటు ప్రారంభించారు. తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో కుకీల పెత్తనం ఏమిటని మండిపడుతున్నారు.మెయితీల తిరుగుబాటు నేపథ్యంలో కుకీలు కూడా స్పందిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారమే తాము నడుచుకుంటున్నామని, మతం పేరుతో మమ్మల్ని ఇబ్బంది పెట్టే అధికారం మెయితీలకు ఎక్కడిదని వారు ప్రశ్నిస్తున్నారు.."మేము గిరిజనులం. కొండ ప్రాంతాల్లోనే ఉంటాం.. అది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు.. అలాంటప్పుడు మా ప్రాంతంలోకి వారు ఎలా వస్తారు? మా జన సమూహం ఆరాధించే దైవాలకు మందిరాలు నిర్మిస్తే తప్పు ఎలా అవుతుంది" అంటూ కుకీలు విమర్శిస్తున్నారు.కాగా గత ఏడాది జూన్ నెలలో అటు కుకీలు, ఇటు మెయితీల మధ్య గొడవ ప్రారంభమైంది. ఈ రెండు తెగల గొడవలోకి రాజకీయ పార్టీలు ప్రవేశించడంతో అగ్నికి ఆజ్యం తోడైనట్టయింది. దీంతో మణిపూర్ మంటల్లో చిక్కుకుంది. సుమారు మూడు నెలల వరకు ఆ రాష్ట్రంలో భద్రత దళాలు కర్ఫ్యూ విధించాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చాలా రోజుల వరకు ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ కనెక్షన్ ను ప్రభుత్వం నిలుపుదల చేసింది. మళ్లీ పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆ ప్రాంతంలో గొడవలు ప్రారంభమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తమ హక్కులు నెరవేర్చుకునే దాకా ఉద్యమాలు చేస్తామని మెయితీలు అంటుంటే.. తమపై దాడులు చేస్తే ఊరుకోబోమని కుకీలు అంటున్నారు.. మరోవైపు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రం సహాయం కోరడంతో బలగాలను దింపే యోచనలో ఉంది.

## బీఆర్ఎస్ పోరాటం..

రెండు నాల్కల ధోరణి అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్లో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్కు ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా ఈ నెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు విజ్ఞాపన పత్రాలు ఇస్తామని చెప్పారు.'బీఆర్ఎస్ పాలనలో ప్రతి విషయంలో ప్రతి విషయంపై ఆరోపణలు చేశారు. అప్పటి ప్రభుత్వ పథకాలనే ప్రస్తుత సర్కారు కొనసాగిస్తున్నది. ఎల్ఆర్ఎస్ పథకమే దీనికి ఉదాహరణ. నాడు ఎల్ఆర్ఎస్పై అప్పటి ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కోర్టులో కేసు వేశారు. కోమటిరెడ్డి కోర్టు కేసుకు సంఘీభావం తెలుపుతున్నా. నామినల్ ఫీజులతో భూములను రెగ్యులరైజ్ చేయడానికి అప్పుడు అవకాశం ఇచ్చాం. ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారు. ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్కుమార్ రెడ్డి చెప్పారు. నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని ఉత్తమ్ అన్నారు. ప్రజల రక్తమాంసాలు పీలుస్తున్నారని సీతక్క ఆనాడు అన్నారు. భట్టి, ఉత్తమ్, సీతక్క ఇప్పుడు సమాధానం చెప్పాలి. ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయల పైచిలుకు భారం పడుతుంది. రిజిస్ట్రేషన్ అయిన స్థలాలకు మళ్లీ ఎందుకు డబ్బులు కట్టాలని భట్టి అడిగారు. ఆనాటి భట్టి డిమాండునే నేను పునరుద్ఘాటిస్తున్నామన్నారు. చితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతి పత్రాలు ఇస్తాం. ఈ నెల 7న అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తాం. ఎల్ఆర్ఎస్ కట్టాలని అడుగుతున్న అధికారులను ప్రజలు నిలదీయాలి.' అని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రశ్నలు అడిగితే.. రక్షించలేం

లేదని చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని పేర్కొంది. ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. అదేసమయంలో 1998లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు సభ్యుల ధర్మాసనం కొట్టివేసింది. ప్రసంగాలు, అసెంబ్లీ, పార్లమెంట్లో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న చట్టసభ్యులకు.. విచారణ నుంచి మినహాయింపును ఇస్తూ 1998లో తీర్పును వెలువరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2), 194(2) పార్లమెంటరీ ప్రివిలేజ్ని పరిగణలోకి తీసుకుని ఈ తీర్పును ఇస్తున్నట్టు నాటి ధర్మాసనం పేర్కొంది. అయితే.. ఆ తీర్పు అర్థం, లంచం తీసుకోవడం అనేది ఆర్టికల్ 105, 194 లకు విరుద్ధంగా ఉన్నాయని తాజాగా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు.. నాటి తీర్పును కొట్టివేసింది.. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం. "శాసన సభలు, పార్లమెంట్లో ప్రసంగాలు, ఓటు కోసం అవితీనికి పాల్పడ్డారని, లంచం తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు, ఎంపీలకు విచారణ నుంచి మినహాయింపు ఉండదు. రాజ్యాంగం పరంగా.. లంచాలు తీసుకోవడం అనేదే అతి పెద్ద నేరం అని, చట్టసభ్యులు అవితీనికి పాల్పడటం అనేది ప్రజా జీవితంలో వారి నైతిక విలువలకు సంబంధించినది అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఝార్ఖండ్ ముక్తిమోర్చా నేత సీతా సోరెన్.. రాజ్యసభ ఎన్నికల్లో ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని గతంలో ఆరోపణలు వచ్చాయి. 2012లో ఈ వ్యవహారం కోర్టుకు వెళ్లింది. ఆర్టికల్ 15 కింద తనకు మినహాయింపు లభిస్తుందని సీతా సోరేన్ పేర్కొన్నారు. ఝార్ఖండ్ కోర్టు మాత్రం.. సీతా సోరేన్ అపీలును కొట్టిపారేసింది. అనంతరం.. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు వెళ్లింది. అప్పటి నుంచి ఈ కేసు ముందుకు కదల్లేదు.కాగా.. ఈ కేసుపై.. 2023 అక్టోబర్లో రెండు రోజుల పాటు విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఎప్పుడెప్పుడు బయటకి వస్తుందా అని అందరు ఎదురుచూశారు. చివరికి.. సోమవారం.. తీర్పును వెలువరించింది సుప్రీం ధర్మాసనం. ధర్మాసనంలోని ఏడుగురు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు ఇది. లంచం అనేది పార్లమెంటరీ ప్రివిలేజ్లలో భాగం కాదని వారు తేల్చిచెప్పారు.వాస్తవానికి ఈ వ్యవహారంపై 1998లో ఇచ్చిన తీర్పులో సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లంచం తీసుకుని ఓటు వేసిన చట్టసభ్యులకు.. తీర్పు ద్వారా ప్రొటెక్షన్ లభిస్తోంది. కానీ.. లంచం తీసుకున్నప్పటికీ.. తనకు నచ్చినట్టు ఓటు వేస్తున్న వారిపై మాత్రం విచారణలు జరుగుతున్నాయి.

## 15 నుంచి హాఫ్ డే స్కూల్స్

విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యాహ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత.. యథావిధిగా ఉదయం పూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా విద్యాశాఖ హాఫ్ డేస్ ప్రకటించింది. మార్చి 15 నుంచి ఈ విద్యా సంవత్సరంలో చివరి పని దినం ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు అంటే ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్మెంట్ విద్యాసంస్థలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు పనిచేస్తాయని పేర్కొంది.

# స్టాండింగ్ కమిటీ మెంబర్.. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు

- జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**జయభేరి, ఉప్పల్ :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం ఇచ్చినందుకు వారికి శాలువా, పండ్ల బొకేతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలు కార్పొరేటర్ గా నా కష్టాన్ని నా పనితనాన్ని గుర్తించి నా పైన నమ్మకాన్ని ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన కెసిఆర్ కి, కేటీఆర్ కి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి, ముఖ్యంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా డివిజన్లోని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ మూడు సంవత్సరాలు నాతో పాటు అన్ని కార్యక్రమాలలో నాకు తోడు ఉంటూ అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసి నాకు ఈ స్టాండింగ్ కమిటీ అవకాశం వచ్చే విధంగా సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి, నాయకురాళ్ళ కి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.









## టీడీపీ నేత ముద్రగడ పుట్టినరోజు శుభాకాంక్షలు

**జయభేరి, ఇల్లందు :**

ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ ఎంపీటీసీ మండల రాము, మడుగు సాంబామూర్తి వంశీకి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంశీ ఇల్లందులో తెలుగుదేశం పార్టీ లో ఉంటు, సేవ కార్యక్రమలు చేస్తూ ఇల్లందు ప్రజలకు నోట్లో నాలుకల అందరితో కలిసిపోతు ఉంటాడు అలాంటి వంశీ పుట్టినరోజు వేడుకలకు రావడం ఆనందంగా ఉంది ఈ కార్యక్రమం నిర్వహించిన వారి పార్టీ వారికి మిత్ర బృందాం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలకు విసినందుకు ఏమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాలకృష్ణ, కారు నర్సయ్య, వినీత్, శ్రీవెద్, ప్రణయ్, నవీన్, చింటూ, సోను మహేష్, కార్తీక్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

- ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు డ్రగ్ ఇన్స్పెక్టర్
- ప్రజల ఆరోగ్యలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా పై మెడికల్ అధికారులు నామమాత్రం చర్యలు తీసుకుంటారా...?
- లేదా తప్పులు ఉన్న మెడికల్ దందాపై వారి లైసెన్స్ రద్దు చేస్తారా? లేదా అని వేచి చూడాలి...?



**జయభేరి, ఇల్లందు కొత్తగూడెం :**

బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ పరిధిలో గల అన్ని మెడికల్ షాపుల్లో సోమవారం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ షాపుల నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనల పై వారికి అవగాహన కల్పించి మెడికల్ షాపులో విక్రయిస్తున్న మందులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా మందులను విక్రయించవద్దని ప్రతి ఒక్క మెడికల్ షాపులో ఫ్రార్మసిస్ట్ ఉండాల్సిందేనని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రాయించవద్దని మత్తు మాత్రలు అమ్మే సమయంలో వాటిని విక్రయదారుడు ఎందుకు ఉపయోగిస్తున్నాడో ఆరా తీసిన తర్వాతనే విక్రయించాలని ఆయన తెలిపారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 10 మందుల దుఖానలు నిర్వాహకులకు నోటీసులు అందించనున్నట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిఐతో పాటు జూనియర్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.



## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను రద్దు చేయాలి

**జయభేరి, కామారెడ్డి, మర్చి 4 :**

అబద్ధంగా, అన్యాయంగా నిర్వహించు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యశాఖ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు పల్లికొండ సాయిబాబా, నామాల శంకర్, నర్ర సాయిలు, గాదం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పట్టణ గంగపుత్ర సంఘంలోఎన్నికల అధికారి రామ్మోహన్, మత్స్యశాఖ జిల్లా అధికారి వరదరావు ఈనెల 1 తేదీన నోటిఫికేషన్ వేయడం జరిగిందని ఈరోజు 4 తేదీన నామినేషన్ల స్వీకరణ జరిగిందని. ఇందులో సభ్యులు అందరూ నామినేషన్లు వేసిన తర్వాత అందులోనుండి 14 మంది సభ్యులను అన్యాయంగా అక్రమంగా తొలగిస్తూ నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని, ఇటి అన్యాయాన్ని నిరసిస్తూ సంఘ సభ్యులు ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ జిల్లా సంఘం ఎన్నికలను బహిష్కరిస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రద్దు చేసి జిల్లాలో ఉన్న సంఘాల ఎన్నికలను నిర్వహించిన తర్వాత జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల్లో మహిళలు అగ్రస్థానంలో నిలవాలి

- టీఎన్జీవో అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్
- మహిళలు తలుచుకుంటే కానిదేమీ లేదు...
- ఆకాశాల్లో సగం అవకాశాలు సగం కచ్చితంగా మహిళలకు భాగం ఇవ్వాల్సిందే...
- టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని

**జయభేరి,**




టీఎన్జీవో అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు గృహకల్ప కార్యాలయం లో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి. మనోరమ స్వామి గౌడ్, డా.కే.బి.సంధ్య, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (అనస్తీషియా) ఈ.ఎస్.ఐ.ఆసుపత్రి, డా.సోమవతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ),షాదన్ మెడికల్ కాలేజ్, అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీమతి. సీమ ముజీబ్, కుమారి బి.రేచల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రభుత్వ డెంటల్ కళాశాల, శ్రీమతి ఆర్. రంజన, సీనియర్ కామ్రేడ్, శ్రీమతి. పీ.వి. జి.రాణి, గజెటెడ్ లైబ్రరియన్, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీమతి సుజాత, శ్రీమతి గీత ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ యూనిట్ల మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, జిల్లా మహిళా ఉద్యోగులకు, కార్యవర్గ సభ్యుల కు డాక్టర్ ముజీబ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మహిళలు అన్ని వర్గాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆశిస్తూ "అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు" తెలిపారు.

## అయ్యోధ్య రాముడి దర్శనానికి బయల్దేరిన రామభక్తులు



- కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన రైలులో 1453 మంది రామ భక్తులు
- అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, అభియాన్ రాష్ట్ర కన్వీనర్ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.
- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా

**జయభేరి, కామారెడ్డి మర్చి 4 :**

అయ్యోధ్య లో రామ మందిర నిర్మాణం పూర్తయి దర్శనాలు ప్రారంభం అయిన తరువాత రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రోజు ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన రామ భక్తుల కోసం రైలు ఏర్పాటు చేయటం జరిగింది. నేడు జహీరాబాద్ పార్లమెంట్ కి సంభందించిన రైలు కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి బయల్దేరింది. ఈ రైలును బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణా తారా మాట్లాడుతూ.. అయ్యోధ్య రాముడి దర్శనానికి నేడు జహీరాబాద్ పార్లమెంట్ రామభక్తులు ప్రయాణం అవుతున్నారని, కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన రైలులో 1453 మంది రామ భక్తులు ఉన్నారని, భక్తుల కొరకు రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మరియు అభియాన్ రాష్ట్ర కన్వీనర్ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రయాణం, భోజనం, వసతి, దర్శనం వంటి అన్ని సౌకర్యాలు భక్తుల కోసం ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆ బాల రాముని దర్శనం అవుతుందని అన్నారు. ఈ నెల 9 వరకు దర్శనం పూర్తి అయ్యి కామారెడ్డి చేరుకుంటారని అన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన ఇర్షాద్ ఖాన్

- వరుస చేరికలతో బలం పుంజుకుంటున్న ఉప్పల్ కాంగ్రెస్

**ఉప్పల్, మార్చి 04:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు నిండక ముందే వరుస చేరికలతో బలపడ్తుంది కాంగ్రెస్. తెరాస కార్యవర్గం మాజీ మేయర్ తో పాటు ప్రస్తుత డిప్యూటీ మేయిర్ అందరు కాంగ్రెస్ గూటికి చేరారు. ఇదే వరుసలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మరో కీలక నేత కూడా తెరాస మైనార్టీ విభాగనికి చెందిన కీలక నేత ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ ) కాంగ్రెస్ లో చేరారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఇది తెరాస కి పెద్ద ఎదురు దెబ్బ. సోమవారం జరిగిన కార్యక్రమం లో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల్లా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అనుచరా ఘనంతో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి మా ప్రియతమ ముక్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో లోనే సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గం లో ముమ్మందు కాంగ్రెస్ అభివృద్ధి ఫలాలను ప్రజలోకి ఆరు గ్యారంటీలను తీసుకెళ్తానని తెలిపారు.

## సోమారంపేట్ గ్రామంలో సిసి రోడ్డు కోసం మంజూరు



**జయభేరి, కామారెడ్డి మర్చి 4 :**


ప్రజ ప్రభుత్వం వచ్చి కనీసం మూడు నెలలు కాకముందే మన సోమారంపేట్ గ్రామానికి నిధులు మంజూరు చేసిన షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ రోజు ఎల్లమ్మ దేవస్థానానికి సీసీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఇందులో మండల అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్, సోమారంపేట్ గ్రామ అధ్యక్షులు బాధవత్ మోజ్యా నాయక్, నారగౌడ్, బన్సీలాల్, టీపీసీసీ ఎన్ ఆర్ ఐ దుబాయ్ కోఆర్డినేటర్ బాలరాజు, ఎల్లమ్మ గుడి చైర్మన్ గంగారాం నాయక్, చంద్రు, మండల్ st సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్, రమేష్, లింగం, నాగరాజు,ఎల్లయ్య, నర్సయ్య,రమేష్ రెడ్డి, రవీందర్, లక్షమన్ నరేష్, రవి, జవహర్లల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## కేంద్రంలో మరోసారి బిజెపి సర్కార్



**జయభేరి, మేడ్చల్ :**

దేశంలో బిజెపి పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే ముచ్చటగా మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ రావాల్సిందేనని విశ్వాసానికి విశ్వసనీయతకు మారుపేరే నరేంద్ర మోడీ అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బ్రహ్మాండమైన అభివృద్ధి సంక్షేమ పాలన సాగుతుందని, దేశవ్యాప్తంగా ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేసేది నరేంద్ర మోడీ సర్కారీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నరేంద్ర మోడీ సర్కారే నిర్మాణం చేసిందాని మోహన్ రెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిలో వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలు రహదారులు నేడు నరేంద్ర మోడీ పాలనలో అభివృద్ధి పదంలో కొనసాగుతున్నాయని అన్నారు. 500 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న హిందువుల మనోభావాలకు ప్రతీకైన రామ జన్మభూమి లో రామ మందిరం నిర్మాణం చేసిన ఘనత నరేంద్ర మోడీదేనని అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధ సమయాల్లో అక్కడ చిక్కుకున్న భారతీయుల కోసం యుదాన్ని నిలిపివేయించి సురక్షితంగా భారతీయులను తీసుకువచ్చింది గొప్ప నాయకుడు నరేంద్రమోదీ అని అన్నారు. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో 400 పైచిలుకు స్థానాలు భాజపా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.



# ఫ్యామిలీ జోలికొస్తే మడతపెట్టేస్తాడు

ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' ఒకటి. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించిన ఈ చిత్రానికి పరశురామ్ దర్శకుడు. దిల్‌రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచారచిత్రాలకు ప్రేక్షకుల్లో మంచి స్పందన లభించిందని చిత్రబృందం ఆనందం వెలిబుచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి చెందిన టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. గోపీసుందర్ సంగీత దర్శకత్వం వహించిన 'దేఖోరే దేఖో..' పాటతో హీరో పాత్ర చిత్రణను అభివర్ణిస్తూ టీజర్ ఆద్యంతం కలర్‌ఫుల్‌గా సాగింది. సర్ నేమ్‌కు సరెండరై, ఫ్యామిలీ అంటే వీక్‌నెస్ ఉన్న కలియుగ రాముడిగా ఈ టీజర్‌లో విజయ్ దేవరకొండ కనిపించాడు. కుటుంబ క్షేమం కోసం దైవాన్ని పూజిస్తూ, వారిని కంటికి రెప్పలా చూసుకుంటుంటాడు ఇందులో హీరో. వాళ్లజోలికి ఎవరైనా వస్తే మడతపెట్టి కొడతాడు. అతను వేస్తే బడ్జెట్ షాక్. ప్లాన్ గీస్తే ప్రాజెక్ట్ షేక్.. అంటూ టీజర్‌లో హీరో గురించి దాదాపుగా చెప్పేశారు. టీజర్ చివరల్లో మృణాల్ అడుగుతుంది.. 'కాలేజ్‌కి వెళ్లాలి.. కొంచెం దింపుతావా?' అని. 'లీటర్ పెట్రోల్ కొట్టిస్తే దించేస్తా..' అంటాడు హీరో. కంప్లీట్ ఫ్యామిలీమేన్‌గా ఇందులో విజయ్ దేవరకొండ కనిపిస్తాడనటానికి ఈ టీజర్ ఓ ఉదాహరణ.



# హద్దులు లేని ప్రేమను పంచావ్

2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసింది మిల్కీ బ్యూటీ తమన్నా. అదే ఏడాది మనోజ్ 'శ్రీ' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది. మొత్తంగా 19ఏళ్ల కెరీర్‌ని పూర్తి చేసుకుంది తమన్నా. దాంతో తమన్నాపై అభిమానులు శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నటి కాజల్ కూడా మిల్కీ బ్యూటీకి శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు ఎడిట్‌చేసిన తమన్నా పోస్టర్‌ను తన వ్యక్తిగత సామాజిక మాధ్యమంలో షేర్ చేసింది. దానిపై తమన్నా స్పందించింది. 'నా కెరీర్ ఇంత హాయిగా సాగుతోందంటే కారణం నీ స్నేహం. ఇన్నేళ్లు నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేని ప్రేమను పంచావు. థాంక్యూ కాజూ..' అంటూ రిప్లయ్ ఇచ్చింది తమన్నా. ఇంకా చెబుతూ 'ఇంతమంది అభిమానుల్ని సంపాదించుకోగలిగాను. వారి ఉత్సాహమే నాలో శక్తిని రెట్టింపు చేస్తున్నది. రానున్న కాలం ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలకు వేదిక కానుంది. మీ అందరికీ నచ్చే సినిమాలే చేస్తానని హామీ ఇస్తున్నా' అంటూ అభిమానులను ఉద్దేశించి పోస్ట్ పెట్టింది తమన్నా.

# ఏదేమైన చేస్తూనే వుండాలి

## హీరోయిన్ చాందినీ చౌదరి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి విలేకరుల సమావేశంలో 'గామి' విశేషాలని పంచుకున్నారు.


**'గామి' సుధీర్ఘ ప్రయాణం కదా.. మీరు ప్రాజెక్ట్‌లో ఎప్పుడు చేరారు ?**

గామి ప్రాజెక్ట్ లో మొదటి రోజు నుంచి వున్నాను. మను సినిమా చేసినపుడు దర్శకుడు విద్యాధర్ పరిచమయ్యారు. గామి అంటే సీకర్.. తాను అనుకున్న గమ్యాన్ని గమించేవాడు గామి. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్, హిమాళయాలు.. ఇలా రియల్ లోకేషన్స్ లో ఈ సినిమా అద్భుతంగా చిత్రీకరించాం. మా టీంలో నేను ఒక్కరే అమ్మాయిని. అందరం ఒక బస్ లో వెళ్లి సూర్యస్తమయం వరకూ షూటింగ్ చేసి వచ్చేవాళ్ళం. షూటింగ్ లో చాలా సవాల్ తో కూడిన పరిస్థితులు ఉండేవి. ముఖ్యంగా వాష్ రూమ్ యాక్సిస్ లేకపోవడం వలన నీరు కూడా తాగేదాన్ని కాదు. దాదాపు నెల పాటు ఇలా షూటింగ్ చేశాం. ఇందులో చూపించిన స్టంట్స్ రియల్ గా చేశాం. గడ్డకట్టిన మంచు పొరల మీద నడిచినప్పుడు పగుళ్ళు వచ్చాయి. పొరపాటున కిందపడితే ప్రాణానికే ముప్పు. అలాంటి సమయంలో నా దగ్గర ఉన్న లగేజ్ ని పారేసి జంప్ చేసి లక్కీగా బయటపడ్డాను. ఈ సినిమా ప్రయాణం అంతా ఒక సాహస యాత్రలా జరిగింది.

**హీరోయిన్ కమర్షియల్ సినిమాల రూట్ ని ఎంపిక చేసుకునే అవకాశం వున్నప్పుడు మీరు ఇంత ఛాలెంజింగ్ ఈ రూట్ ని ఎంపిక చేయడానికి కారణం?**

కమర్షియల్ సినిమాలు చేయొచ్చు. నేను చేశాను కూడా. అయితే సినిమా పరిశ్రమలోకి వచ్చిందే ఒక పాషన్ తో. కొన్ని కథలు విన్నప్పుడు నన్ను నేను నియత్రించుకోలేను. 'గామి' కథ విన్నప్పుడు కూడా ఖచ్చితంగా అందులో భాగం కావాలనిపించింది. నా మనసుకి చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది. కలర్ ఫోటో తర్వాత ఒక సీరియస్ పెర్ఫార్మర్ గా గుర్తింపు వచ్చింది. నా వర్క్ ని ఇంకా ఎలా మెరుగుపరిచుకోవచ్చు అనే దానిపైనే ద్రుష్టి పెడుతున్నాను.

**గామి విన్నప్పుడే ఈ సినిమా ఐదేళ్ళు పడుతుందని అనుకున్నారా ?**



గామి కి సమయం పడుతుందని తెలుసు. ఎందుకంటే చెప్పే కథ పెద్ద కాన్వాస్ లో వుంది. మేము లిమిటెడ్ క్రూ తో వెళ్లాం. పైగా దర్శకుడు విద్యాధర్ క్రాఫ్ట్ మీద చాలా పర్టిక్యులర్ గా వుంటారు. తను అనుకున్నది వచ్చే వరకు ప్రయత్నిస్తాడు. చాలా డిఫరెంట్ వాతావరణ పరిస్థితిలలో తీసిన సినిమా ఇది. దీనివలన తప్పకుండా సమయం పడుతుంది. అంత సమయం తీసుకున్నాం కాబట్టే విజువల్స్ ఇంత అద్భుతంగా వచ్చాయి. ఐమాక్స్ స్క్రీన్ లో ట్రైలర్ చూసినప్పుడు పడిన కష్టానికి ప్రతిఫలం లభించిందని ఆనందంతో కన్నీళ్లు వచ్చేశాయి.

**గామిలో మీ పాత్ర ఎలా వుంటుంది ?**

ఇందులో నాది, విశ్వక్ పాత్రల కథలు ఒకదానితో ఒకటి మెర్జ్ అయ్యే వుంటాయి. ఎలా మర్జ్ అవుతాయనే తెరపై చూడాలి. గామి క్లైమాక్స్ ఫెంటాస్టిక్ గా వుంటుంది. అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. గామి లాంటి సినిమా తెలుగులో ఇప్పటివరకూ రాలేదు. గామి లాంటి సినిమా వర్క్ అవుట్ అయితే ఇంలాంటి మరిన్ని అద్భుతమైన కథలు వస్తాయి.

**విశ్వక్ తో వర్క్ చేయడం ఎలా అనిపించిది?**

విశ్వక్ గ్రేట్ కో యాక్టర్. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తను వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

**పరిశ్రమలో ఈ పదేళ్ళ ప్రయాణం ఎలా అనిపించింది ?**

పరిశ్రమలో పదేళ్ళు పూర్తి చేసుకోవడం నిజంగా అన్ బిలివబుల్. పరిశ్రమలోకి వచ్చినపుడు ఎలా మాట్లాడాలో కూడా తెలీదు. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇక్కడ ఆపకుండా ఎదో ఒకటి చేయాలి. కొన్నిసార్లు మనకి ఆప్షన్స్ వుంటాయి. అప్పుడు నచ్చింది చేయాలి. కొన్నిసార్లు ఆప్షన్ వుండదు. అప్పుడు వున్నది చేయాలి. ఏదేమైన పని చేస్తూనే వుండాలి. పదేళ్ళు పూర్తి చేసుకోవడం నా ద్రుష్టి చాలా పెద్ద డీల్.

**ఎలాంటి పాత్రలు చేయడానికి ఇష్టపడతారు ?**

అన్ని రకాల పాత్రలు చేయడానికి ఇష్టపడతాను. **నాకు ఇబ్బందిగా అనిపించని పాత్రలు చేస్తాను.**

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**

ఈ ఏడాది నేను నటించిన నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. నిర్మాతలు వివరాలని తెలియజేస్తారు. అలాగే ఝాన్సీ వెబ్ సిరిస్ మరో సీజన్ కూడా రాబోతుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com